# స్వాగతం సుస్వాగతం

సుంకర అప్పారావు

అరుణకాంతుల బంగరు వన్నెతో మేఘమాలల మిలమిలలు
ఉదయకిరణకాంతిలో జలతరంగాల మెరుపుల తళతళలు
కొండలమాటునుండి జాలువారిన వయ్యారపు సెలయేటి గలగలలు
ఉషోదయానికి పల్లవిపాడే పసందైన పక్షుల కిలకిలలు
పిల్లనగ్రోవిలా సవ్వడిచేసే చిరుగాలిరాగాల సరిగమలు
ఝుమ్మని పాడే తుమ్మెద పాటకు పువ్వులు చిందే మకరందపు
మధురిమలు
అందమైన సరస్సులో ఆహ్లాదంగా ఆడే హంసల గుసగుసలు
మేఘమృదంగధ్వనికి పురివిప్పి ఆడే మయూరి నాట్యభంగిమలు
హర్షంతోకురిసే వర్షపు చిటపట కరతాళధ్వనులు
యవ్వనపు గువ్వలజంటల కువకువలు – వసంత కోకిలకుహూ కుహూలు
మత్తెక్కించే మల్లెల పరిమళాలు – గుబులుపుట్టించే గులాబీల
ఘుమఘుమలు
వెన్నెలరేయిలో వెచ్చని ప్రియురాలి మేనివంపుల మిసమిసలు
బుడిబుడినడకల బోసినవ్వుల పసిపాప బుగ్గల నిగనిగలు
ప్రకృతిలోని ప్రతి అందం పలుకుతోంది స్వాగతం
శ్రీ వ్యయనామసంవత్సరానికి సుమసుగంధాల సుస్వాగతం